# లిక్కర్ స్కాంలో జగన్ బ్యాచ్ కి జైలు తప్పదు..ఎమ్మెల్యే దగ్గుపాటి

- అనంతపురం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- జూన్ 4న విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమం
- సచివాలయం ఉద్యోగిని బెదిరించిన వ్యక్తి చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే



అనంతపురం,మే31.అక్షర టైమ్స్:–
గాలి జనార్దన్ రెడ్డి తరహాలో లిక్కర్ స్కామ్ లో జగన్ అండ్ కో కూడా జైలుకు వెళ్లక తప్పదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శనివారం ఆయన పలు కాలనీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నారాయణపురం గ్రామపంచాయితీలోని సోమనాథ్ నగర్ చౌరస్తా నుంచి పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం 41వ డివిజన్ లోని హనుమాన్ కాలనీ 60వ సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేశారు. ఆతర్వాత 50వ డివిజన్ లోని టి.టి.డి కళ్యాణమండపం వద్ద జరిగిన పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. 44వ డివిజన్ 1వ రోడ్డు ఏడీసీసీ బ్యాంకు వద్ద కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమకు నెల నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3వేల రూపాయలు ఉన్న పింఛన్ ను 4వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15వేల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామంటే తెలుగుదేశం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో ఒకసారి తెలుసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో 2వేలు ఉన్న పింఛన్ ను 3వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందని కామెంట్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించామన్నారు. ప్రజల భూములను కాజేసే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కడపలో మహానాడు అత్యంత ఘనంగా జరిగిందని 7 నుంచి 8లక్షల మంది జనం పాల్గొన్నారన్నారు. ఇది చూసిన వైసీపీ నాయకులకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. అందుకే వారు ఏం చేయాలో తెలియక వెన్నుపోటు దినోత్సవం అంటూ హడావిడి చేస్తున్నారన్నారు. జూన్ 4వ తేదీన తాము విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మైనింగ్ కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి, రాజగోపాల్, ఐఏఎస్ శ్రీలక్ష్మి వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్ రెడ్డి చేసిన పనుల వల్ల ఐఏఎస్ లు, మంత్రులు కూడా జైలు బాట పట్టారన్నారు. ఇప్పుడు లిక్కర్ స్కాంలో కూడా ధనుంజయ రెడ్డి, గోవిందప్ప తో పాటు వైసీపీ హయంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు చివరకు జగన్ కూడా జైలుకు వెళ్లక తప్పదన్నారు. టీడీపీ హయాంలో ఇలాంటి తప్పులు ఎక్కడ జరగనివ్వలేదన్నారు. రెండు రోజుల క్రితం సచివాలయం ఉద్యోగిని స్థానిక టిడిపి నాయకుడు ఫోన్లో దూషించిన సంఘటన మీద ఖచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఉద్యోగుల మీద ఎవరైనా దురుసుగా వ్యవహరిస్తే ఉపేక్షించేది ఉండదన్నారు. ఏ పార్టీ అయినా చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, ఎమ్మార్వో, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఆమిద్యాల రాజేష్



ఉరవకొండ,మే31.అక్షర టైమ్స్:–
వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఉరవకొండ మండలానికి చెందిన బిరిదేపల్లి రాజేష్ నుఎంపిక చేసినట్లు వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బిరిదేపల్లి రాజేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైసీపీ పార్టీ అభ్యున్నత కోసం ఆశ్రమిస్తున్న తనపై నమ్మకం ఉంచి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి కి, ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ విశ్వేశ్వర్ రెడ్డికి, వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి పార్టీ అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తున్నాం..

- నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్
- ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడమే పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం
- భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది
- రాబోయే కాలంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం అమలు చేస్తాం..
- రాష్ట్ర శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





ఉరవకొండ,మే31.అక్షర టైమ్స్:–
నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలం గోట్కూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %ద% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు.మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తారీకుగానీ, అది ఆదివారం అయితే అంతకు ముందు రోజు పేదల సేవలో పేరుతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటూ సమాజంలో ఉన్న ప్రజానీకంతో మమేకమవుతూ ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఇదొక అవకాశంగా భావిస్తున్నామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన మొత్తంకన్నా కూడా విభజించినటువంటి రాష్ట్రంలో ఇవాళ ఖర్చు పెడుతున్నటువంటిది చాలా ఎక్కువ మొత్తమని, 4 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు దాదాపు 60 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లుఇవ్వలేదని, ఇంత ఎక్కువ మందికి కూడా ఇవ్వలేదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఒకవైపు ప్రభుత్వాన్ని నడపడమే కష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ఏ రోజుకారోజు సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నా కూడా మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేసే ప్రక్రియలో ముందుకు సాగుతోందన్నారు. రాబోయే కాలంలో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టే లోపలే రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ, ఈ సీజన్ స్కూల్ ఓపెన్ అయ్యి చదువుతున్నటువంటి పిల్లలకి ఇవ్వాల్సిన తల్లికి వందనం పథకం డబ్బు కూడా వెంటనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎంత భారమైన కూడా ఒకవైపు సంక్షేమ పథకాలు నడుపుతున్నామన్నారు. ఐదేళ్లపాటు గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు 10 లక్షల కోట్లకు దాటినా బకాయిలు, వెంటనే ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ 1 లక్ష 14 వేల కోట్లు పైచిలుకు ఉన్నాయన్నారు. తీవ్రమైనటువంటి ఒత్తిడిలో ఉన్నామని, ఒక వైపు ప్రభుత్వ ఆదాయం బొటాబొటిగా సరిపోతున్న పరిస్థితుల్లో వచ్చే ఆదాయం జీతాలు ఇవ్వడానికి, వడ్డీలు కట్టడానికి సరిపోతాఉంటే ప్రతిరోజు కూడా రేపు ఎలా గడపాలనే ఆలోచనతో ఉన్నామని, సంపద సృష్టి అనేటువంటిది గత ప్రభుత్వం చేయడం మూలానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెట్టుబడులు తెస్తోందని, పరిశ్రమలు వస్తే ఒకవైపు రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది, రెండవ వైపు యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవాళ ఆర్సెలర్ మిట్టల్ అనే సంస్థ రెండు లక్షల కోట్లు పెట్టుబడి పెడుతున్నారంటే 4 ఏళ్లలో దాదాపు అందులో 10 శాతం 20 వేల కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జీఎస్టీ పన్నుల రూపంలో వస్తుందని, ఇలా పెట్టుబడులు వస్తే పన్నులు వస్తాయి, ఆ పన్నులతో పేదలను కాపాడుకునేటువంటి పనులు చేయొచ్చు, పేదలకు పథకాలు ఇవ్వచ్చని, మరోవైపు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చన్నారు. ఇవేవీ లేకుండా ఐదేళ్లలో పరిశ్రమలను పారద్రోలి పెట్టుబడులు లేకుండా చేసి ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చినటువంటిది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, మళ్లీ గాడిన పెట్టేటువంటి ప్రయత్నం చేస్తున్నామన్నారు. చాలా కష్టతరమైన పరిస్థితని, అయినా సరే చంద్రబాబు నాయుడు సుదీర్ఘ పాలనా అనుభవం కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రభుత్వాన్ని ఇవాళ ముందుకు నడిపించగలుగుతున్నామన్నారు. ఏది ఏమైనా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలో 2,77,834 మంది పింఛన్ దారులకు 124 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్ లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సజావుగా పింఛన్ల పంపిణీ చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ కుల్లాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయండి.. : బిసివై పార్టీ




రాయదుర్గం,మే31.అక్షర టైమ్స్:–
ఆత్మ స్తుతి పరనింద మాని కూటమి ప్రభుత్వం రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధిని చూపించాలి అని బిసి వై నియోజకవర్గ అధ్యక్షు డుగౌని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశాడు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని గత వైకాపా హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు 50 వారాల సెల్ఫీ చాలెంజీ విసిరి తనను గెలిపిస్తే అన్ని పనులు చేసి చూపిస్తానన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పట్టణం బీసీవై పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షు డుమరియు అడ్వకేట్ గౌని ప్రతాపరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రధానంగా టిడ్కో ఇల్లు, వంద పడకల ఆసుపత్రి మరియు శాసనసభ్యు డు గత 50 వారాలలో చేసిన తదితర అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. గత మూడు రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంటు సరఫరా లేక అంధకారంలో మొబైల్ టార్చ్ లైట్ మధ్య వైద్య సేవలు అందిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. గత వైకాపా పాలనలో చేసిన తప్పిదాల వల్లనే అలా జరిగాయి, ఇలా జరిగాయి అంటూ గత ప్రభుత్వం పై విమర్శలు మాని ప్రస్తుతం అభివృద్ధిపై దృష్టి సాధించాలని కోరారు. ఆత్మస్తుతి పరనిందను మానీ అభివృద్ధిపై ఇప్పటికైనా ప్రస్తుత ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు దృష్టిసాదించాలన్నారు. గతంలో ఎవ్వరికి ఇవ్వనంత మెజారిటీ ప్రస్తుత ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు ఇచ్చారని రాయదుర్గంప్రజల రుణం తీర్చుకోవాలని సూచించారు.అలాగే హెచ్ ఎల్ సీ ఆధునీకారుణకు ఎన్ని నిధులు మంజూరు చేశారో, భైరవాని తిప్పా ప్రాజెక్టుకు కృష్ణా నీళ్లు ఎప్పుడందిస్తారో తెలపాలని కోరారు. మరియు నెమకల్లు బ్యాలన్సింగ్ రిజర్వాయిర్ డెవలప్మెంట్ గురించి కూడా శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.


www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురం - శ్రీ సత్యసాయి జిల్లా

# ఫించన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి



తాడిపత్రి,మే31.అక్షర టైమ్స్:–
కూటమి ప్రభుత్వం లోని తాడిపత్రి ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెయిన్ బజారు నాగులకట్ట వీధిలో లబ్దిదారులకు ఫించన్ అందజేశారు. ఒక రోజు ముందే ఫించన్లు ఇవ్వడం వల్ల లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంభంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - నలుగురికి గాయాలు



ఉరవకొండ,మే31.అక్షర టైమ్స్:–
మండల పరిధిలోని బూదుగవి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఉరవకొండ నుండి బళ్లారి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ధర్మవరం పట్టణానికి చెందిన జాన్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులు హంపి కి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి ఉత్సవం



ఉరవకొండ,మే31.అక్షర టైమ్స్:–
మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్వామి వారి మూలవిరాట్ కు అర్చకులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఆలయం నుండి తీసుకువచ్చి పల్లకి పై కొలువు తీర్చారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి రమేష్ బాబు, అర్చకులు బాలాజీ, గుండురావు, శివ, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి, నాగేంద్ర, నరసింహులు మరియు భక్తాదులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు



పామిడి,మే31.అక్షర టైమ్స్:–
మండలం పరిధిలోని రామగిరి గ్రామం సమీపంలో గార్లదిన్నె మండలం కేశవాపురం గ్రామానికి చెందిన భాస్కర్, ప్రతాప్ లు ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా వాహనం క్రిందకు కుక్కలు చూడడంతో అదుపుతప్పి ప్రమాదవశాత్తు కిందకు పడడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. వారిని పావని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్సకు జిల్లా కేంద్రానికి రెఫర్ చేయడమైనది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పలువురు టిడిపి నాయకు లను ప్రశంసించిన ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు



గుమ్మగట్ట,మే31.అక్షర టైమ్స్:–
ధర్మం, న్యాయం కోసం చేసే పోరాటంలో అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తప్పవని ప్రభుత్వ విప్, శాసనసభ్యు డు కాలవ శ్రీనివాసులు గుర్తుచేశారు. గమ్మగట్ట మండలానికి చెందిన టిడిపి కార్యకర్తలను శనివారం ఆయన అభినందించారు. వైకాపా పాలనలో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న కక్షతో పలువురు టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ధ్వజమెత్తారు. గుమ్మగట్ట మండలం, శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన మేకల తిప్పేస్వామి, కిందింటి హరినాథ్,అట్టయ్య గారి పరమేష్ లను కూడా అదే విధంగా వేధించారన్నారు. వారంతా సమర్థవంతంగా వాటిని తట్టుకొని ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు ముగ్గురిపై పెట్టినా కేసులు కొట్టి వేసిందని వివరించారు. ఇలాంటి వాటిపై పోరాడినప్పుడే మన సత్తా ఏమిటో బయట పడుతాయన్నారు. వైకాపా ఆగడాలు, అక్రమ కేసులను వెరువక పోరాడిన వారికి రాయదుర్గం తెలుగుదేశం పార్టీ తరపున ఆయన అభినందనలు తెలియచేసారు.

## తెలుగుదేశం పార్టీ పేదల ప్రభుత్వం

## : జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు




నార్పల,మే31.అక్షర టైమ్స్:-
నార్పల మండలం బొందలవాడ, నార్పల గ్రామాల్లో జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదల గురించి ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిందన్నారు. దాదాపు సంవత్సర కాలంలో ఆదివారం సెలవు దినం అనడం వలన మూడు, నాలుగు నెలలు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబునాయుడు కి దక్కుతుందన్నారు. అలాగే గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వైయస్సార్ సిపి పార్టీ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా పెన్షన్ను ఒకటో తారీకు పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వీఆర్వో దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో పనిచేసే యువకులపై దాడి - బట్టలు ఊడదీసి కట్టేసి దాడి



కదిరి/అమడగూరు,మే31.అక్షర టైమ్స్:-
కదిరి మండలం కుమ్మరివాండ్ల పల్లిలో వైసీపీ నేతకు చెందిన నాయరా పెట్రోల్ బంకు లో దారుణం చోటేసుకుంది, బాబా ఫక్రుద్దీన్ అనే యువకుడిని గొలుసులతో కట్టేసి చితక బదిన ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఘటన బయట పడింది.వివరాల్లోకి వెళితే
పెట్రోల్ బంకు లో పనిచేస్తున్న బాబా ఫక్రుద్దీన్ 24 వేలు డబ్బు తేడా రావడంతో డబ్బు దొంగలించావు అన్న అనుమానంతో బాబా ఫక్రుద్దీన్ బట్టలు ఉడదీసి స్తంబానికి కట్టివేసి చితక బాదినట్లు సమాచారం.
నిన్న ఉదయం డ్యూటీ ఎక్కిన బాబా ఫక్రుద్దీన్ ఈ రోజు ఉదయం డ్యూటీ దిగి డబ్బు లెక్క అప్పగించడం లో 24 వేల రూపాయలు నగదు తక్కువ రావడంతో బాబా ఫక్రుద్దీన్ ను స్తంబానికి కట్టి బట్టలు ఉడదీసి కొట్టిన పెట్రోల్ బాంక్ మేనేజర్ సత్యనారాయణ, మరియు బంకు సిబ్బంది.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడు బాబా ఫక్రుద్దీన్ ను హాస్పిటల్ కు తరలించి మేనేజర్ సత్యనారాయణ ను మరియు యిద్దరు సిబ్బందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపిన సి ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఘటనపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యువకులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాల నాయకులు మేధావులు కోరుతున్నారు.



## ప్రభుత్వ చౌక ధాన్యపు కేంద్రాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బియ్యం పంపిణీ



పుట్టపర్తి,మే31.అక్షర టైమ్స్:-
గత వైసిపి పాలనలో ఎండియు వాహనాల ద్వారా పేదలకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ బియ్యాన్ని జూన్ 1 నుంచి డీలర్ల ద్వారా ప్రభుత్వ చౌక ధాన్యపు షాపుల ద్వారా అందించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు బీసీ కాలనీలో ఉదయం 7.30 గంటలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చౌక బియ్యాన్ని పేదలకు పంపిణీ కార్యక్రమం చేపడతారు. అక్కడినుంచి బుక్కపట్నం మండలం జానకంపల్లిలో ఉదయం 8 గంటలకు ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో ద్వారా బియ్యం పంపిణి కార్యక్రమాన్ని చేపడతారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో ఉదయం 8:30 గంటలకు కోనంకి నాయుడు ఎఫ్ సి షాపులో , నల్లమాడ మండలం గోపేపల్లి లో, ఉదయం 9:30 గంటలకు , ఓడి చెరువు మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు షాప్ నెంబర్ 1 లో ,అమడగూరు మండలం ఉదయం 11 గంటలకు మహమ్మదాబాద్ లో స్టోర్ డీలర్ రెడ్డప్ప చౌక ధాన్యపు కేంద్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడతారు. దయచేసి ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలనీ కోరుతున్నాం.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం








గాండ్లపెంట,మే31.అక్షర టైమ్స్:-
టిప్పర్ ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి గాండ్లపెంట మండల పరిధిలోని కదిరి రాయచోటి ప్రధాన రహదారిలో టిప్పర్ ద్విచక్ర వాహనం ఢీకొని ఒకర మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల కట్టారుపల్లి క్రాస్ సమీపంలోసమీపంలో మలుపు వద్ద కదిరి నుంచి గాండ్ల పెంటకు వస్తున్న టిప్పర్ మరియు గాండ్ల పెంట నుండి జురుకువాండ్లపల్లి ద్విచక్ర వాహనంలోవెళుతున్న ప్రసాద్ (36) ఢీకొంది. టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని పై వెళ్లడంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య శ్రావణి మూడు సంవత్సరాల కుమారుడు 14 నెలల కుమార్తె కలదు మృతునిదిముదిగుబ్బ స్వగ్రామం తన భార్య గత మూడు రోజుల క్రితం పుట్టింటికి వచ్చింది పిల్లలకు తినుబండారాల కోసం గాండ్లపెంటకు రావడం జరిగింది తిరిగి వెళు తుండగా ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు ఈ విషయంపై సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి పరిశీలించారు అనంతరం శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరికి తీసుకువెళ్లారు ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు

## తెలుగు, ఆంగ్లముపై మక్కువ ఎక్కువ ఉండాలి : గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి




ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో తెలుగు ఆంగ్లము పై మక్కువ ఎక్కువ ఉండాలని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతోపాటు యోగ, ఆటల విషయంలో మంచి మెలకువలను తెలుసుకోవాలని తెలియజేశారు. నీతి కథలు, తెలుగు చదివించుట, ఇంగ్లీష్ గ్రామర్ చెప్పించుట లాంటి విషయాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.తెలుగు విషయంలో ఉన్నంత తృప్తి ఏ ఒక్క భాషలో కూడా లేదని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామని ఇందులో యోగా, తెలుగు, ఇంగ్లీష్, వ్యాకరణం, గ్రామర్, నాట్యాలు, వివిధ ఆటలు వల్ల చక్కటి ఆరోగ్యము, శరీర దృఢత్వం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వములు కూడా నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఆర్డీవో మహేష్



ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ధర్మవరం డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో "యోగాంధ్ర - 2025" కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న "యోగాంధ్ర - 2025" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ధర్మవరం డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అలాగే జూన్ 21వ తేదిన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జూన్ 10వ తేదీన ధర్మవరంలో నిర్వహించు "యోగాంధ్ర - 2025" నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింటు కలెక్టరు, పాల్గోనుదురని తెలిపారు.ఆ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ గురించి పలు శాఖలకు సంబంధించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. అలాగే యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని తెలిపారు. ఈ సమావేశమునకు గౌరవ ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ , డి ఎల్ పి శివకుమారి , మునిసిపల్ మేనేజర్, ధర్మవరం డివిజన్ లోని ఎంపీడీవోలు, ఎం ఈ ఓ లు, సిడిపిఓ లు, డ్వామా, డిఆర్డిఏ తదితర శాఖలకు సంబధించిన అధికారులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు స్పందన.. : ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి



ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాల/పీజీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన రావడం జరిగిందని ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో రెండు కంపెనీలు, కేఎల్ (గ్రూప్స్ అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ తరపున రఘునాథరెడ్డి, ఆర్డిజి టెక్నికల్ సపోర్ట్ తరపున ఇర్షాద్ అహ్మద్ ఇంటర్వ్యూలను నిర్వహించారు అని తెలిపారు. జాబ్ మేళాకు మొత్తం 78 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో కే ఎల్ గ్రూప్స్కు 11 మంది ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కు 6 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులందరినీ శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ కళాశాల ప్రిన్సిపాల్ తదితర అధ్యాపకులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రైవేట్ పాఠశాల సంఘం



ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జాన్ రెడ్డి శనివారం కారు ప్రమాదంలో అనుకోకుండా మృతి చెందారు. ఈ మృతి పట్ల ప్రైవేట్ పాఠశాలల సంఘం గౌరవాధ్యక్షులు చాంద్ బాషా, అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి నరేంద్ర తోపాటు పట్టణ ప్రైవేట్ పాఠశాల కరెస్పాండెంట్లు సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాన్ రెడ్డి కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో వారు కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వీరి ఆధ్వర్యంలో ప్రైవేట్ అసోసియేషన్ సంఘం అభివృద్ధి కూడా జరిగిందని తెలిపారు. జాన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రైవేట్ పాఠశాలల వారు ప్రత్యేకంగా ప్రార్థించారు.

## 650-2, సర్వే నెంబర్ లో 76 దొంగ పట్టాలను రద్దు చేస్తాం : డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు


- ముగిసిన రిలే దీక్షలు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
పట్టణంలో 11 రోజులుగా సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు తుదకు దీక్ష విరమణ గావించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఏఐటియుసి, కార్మిక సంఘం, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు 11,వ రోజు నిర్వహించడం జరిగింది అని తెలిపారధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు ఎవరైతే వున్నారో వారికీ చాలా అన్యాయం జరిగింది అని తెలిపారు. అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11,రోజులుగా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర రిలే దీక్షలు చేస్తున్నామని, గత మూడు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది అని తెలిపారు. ర్యాలీలు, ధర్నాలు అనేక ఉద్యమాలు చేసిన ఫలిత మే ఈరోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరు చేస్తామని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ తెలుపుతూ రిలే దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ ,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, ఆదినారాయణ, తాజుద్దీన్,రామకృష్ణ, రామసుబ్బయ్య,మసూద్, సురేంద్ర,నాగేంద్ర, చిన్న,జనార్దన్, వేణుగోపాల్,షెక్షావలి, గౌస్ లాజం, ఓబులేసు,మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి తాము ఆటంకం కలిగించము

- జనరల్ ఫండ్స్ నుంచి సంబంధిత వాటికి మాత్రమే ఖర్చు పెట్టాలి
- వీధి దీపాలు, నీటి కొరత లేకుండా చూడాలి.. పలువురు కౌన్సిలర్లు డిమాండ్






ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లుగా తాము ఎప్పుడూ కూడా అడ్డగించబోమని, జనరల్ ఫండ్స్ నుంచి సంబంధిత వాటికి మాత్రమే మున్సిపల్ అధికారులు ఖర్చు చేయాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం చైర్మన్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో 16 అంశాలతో గల వాటిని చర్చించి ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జయరాం రెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి మాసపల్లి సాయికృష్ణ, గజ్జల శివయ్య, గోరకాటి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలకు కంచె, స్తంభాలు నాటిన సమాచారం ఎంతవరకు పూర్తి అయ్యింది, వాటి వివరాలను తెలుపాలని కౌన్సిల్లో అడగడం జరిగింది. నాలుగు రోజుల లోపల కౌన్సిల్లో సమాచారం అందిస్తామని కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం అభివృద్ధి లేదని అవినీతి జరుగుతోందని వారు అధికారులపై ఆరోపించారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు జనరల్ ఫండ్ నిధులతో నగదు ఇవ్వరాదని తెలిపారు. మున్సిపల్ ఆదాయంతో అభివృద్ధికి మాత్రమే ఖర్చు పెట్టాలని తెలిపారు. మున్సిపల్ కు సంబంధించిన మార్కెట్లో ఇంతవరకు 90 లక్షల రూపాయలు బకాయి ఎందుకు వసూలు చేయలేదని వారు ప్రశ్నించారు. అదేవిధంగా గతంలో మార్కెట్ దగ్గరకు మాత్రమే కాయగూరలు, చేపలు మాత్రమే కొనుగోలు చేయాలన్న తీర్మానం కూడా జరిగిందని, కానీ ఇప్పుడు కాయగూరల మార్కెట్ కు అవతల వాళ్ళు తోపుడు బండ్లు, షాపులు ఉండడంతో మార్కెట్లో ఉన్న షాపుల వారికి ఆదాయం లేకుండా పోతుందని, బాడిగ కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కావున వెంటనే ఆ తోపుడుబండ్లను, బయట గల షాపులను వ్యాపారం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా మార్కెట్లో ఇంకను మున్సిపల్ గదులు ఉన్నాయని, వాటిని భర్తీ చేయవలసిన బాధ్యత అధికారులదే నని వారు తెలిపారు. అదేవిధంగా కాలువల్లో పూడికలు తీస్తున్నారని, కల్వర్టకు రిపేరీ ఖర్చులు వివరాలు తెలపాలని అడిగారు. అదేవిధంగా పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గతంలో కుటుంబ నియంత్రణ కొరకు అప్పటి ఎమ్మెల్యే ద్వారా ప్రారంభించిన గదిలో గల పరికరాలు ఎందుకు మాయమయ్యాయని వారు ప్రశ్నించారు. దానికి భద్రత సంబంధిత అధికారులదే కదా అని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా మున్సిపల్ కార్యాలయంలో చెత్త వాహనాలు మూలకుపడి ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేసి పట్టణ పరిశుభ్రత కొరకు ఉపయోగించాలని వారు తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చిన పనులను అధికారులు తనిఖీలు చేయడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా రానున్నది వర్షాకాలం కావున వార్డులలో కంప చెట్లు అధికంగా ఉన్నాయని వాటిని తొలగించాలని తెలిపారు. తదుపరి ప్లాస్టిక్ నిషేధం విషయంలో ఏమాత్రం ఫలితం లేదని, పూర్తి దశలో నిషేధించే దిశలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. తదుపరి కదిరి గేట్ నుండి సమాధుల వరకు ఎక్కడపడితే అక్కడ చేపలు అమ్మడం వలన, మార్కెట్లో ఉన్న చేపల వ్యాపారస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే చోటు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా డివైడర్ల మధ్యలో ఇనుప ఫోన్లు తుప్పుపట్టాయని, ఎప్పుడో ఒకసారి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున, డివైడర్ మధ్యలో సిమెంటుతో కూడిన రంధ్రం తయారుచేసి ఫోను నాటాలని తెలిపారు. అదేవిధంగా డివైడర్ అటువైపు ఇటువైపు గల కాలువల్లో మధ్యలో ఒక పెద్ద గుంత వేయించాలని, వర్షాకాలం వచ్చినప్పుడు నీరు రోడ్డు వైపు రాకుండా గుంతలో పోయే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. అనంతరం కమిషనర్ తో పాటు పలువురు అధికారులు సమాధానం ఇస్తూ మున్సిపల్ ఖాళీ స్థలాలు వివరాలను మరో కౌన్సిల్ సమావేశంలో తప్పక ఇస్తామని తెలిపారు. మార్కెట్లో రావలసిన 90 లక్షల బకాయిని వెంటనే వసూలు చేస్తామని హామీ ఇచ్చారు. పూడికల తీత, నూతన కాలువ నిర్మాణం పై మరోసారి శ్రద్ధ వహించి పనిచేసేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కుక్కల కుటుంబ నియంత్రణ గదిలో గల పరికరాలు తుప్పుపట్టాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పరికరాలు తేవడం జరిగిందని తెలిపారు. చెత్త వాహనాలను రిపేరు చేయిస్తామని తెలిపారు. కంపల చెట్లను కూడా త్వరితగతిన తొలిగిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ నియంత్రణపై ప్రతి వారము శానిటరీ ఇన్స్పెక్టర్లు షాపులపై దాడులు చేస్తున్నామని, త్వరలోనే నియంత్రిస్తామని తెలిపారు. ఇక చేపలు ఒకేచోట కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. మరి కొన్ని రోజుల్లో పట్టణాలలో ఉండే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తామని తెలిపారు. డివైడర్ మధ్యలో గుంత ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జయరాం రెడ్డి, శంషాద్ బేగం, కౌన్సిలర్లు, మున్సిపల్ ఈ సాయి కృష్ణ, డి ఈ కళావతి, కృష్ణారావు, శిరీష, టిపిఆర్ఓ విజయభాస్కర్, టిపిఓ అలివేలమ్మ, ఆర్వో అరీఫ్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ప్రతిష్టాత్మకంగా సీఏ ల క్రికెట్ టోర్నీ




- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి..

అనంతపురం,మే31.అక్షర టైమ్స్:-
అనంతపురం చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నీ జరగనుంది. నగరంలోని ఆర్డీటీ స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారంభం కానుంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించనున్నారు. చార్టర్డ్ అకౌంటెంట్లతో పాటు బ్యాంకర్లు, డాక్టర్ల మధ్య మ్యాచులు జరగనున్నాయి. వల్లభ డెవలప్పర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేయనున్నారు. కాగా, టోర్నీకి సంబంధించిన పోస్టర్ ను నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ గుత్తా ప్రభాకర్ నాయుడు, టోర్నీ నిర్వాహకులు మధు, సుధీర్ కుమార్, స్పందేష్ పాల్గొన్నారు.

# పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేదలకు అన్నదానం



అనంతపురం,మే31.అక్షర టైమ్స్:-
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఆదర్శ నగర్ లోని నిత్యసురభి, పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేదలకు శనివారం అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు వారి తాత స్వాతంత్ర సమరయోధులు పెనుగొండ మాజీ సమితి ప్రెసిడెంట్ కీర్తిశేషులు రామచంద్రయ్య వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం దేవుడు ఇచ్చిన వరంగా భావించాలన్నారు. మన మధ్య లేని వ్యక్తి జ్ఞాపకార్థంగా పేదల ఆకలి తీరుస్తే మనకు దూరమైన వారి ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. పండుగలు, శుభకార్యాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ పేదల ఆకలి తీర్చినప్పుడే అసలైన పండుగని గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుశీల, భాగ్యలక్ష్మి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్, కృష్ణ షిరిడి, లక్ష్మీనారాయణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం

- ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్లో జమ చేస్తాం
- జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
- నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం
- ఏపీలో సీబీఎన్ ఉన్నాడు...పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా
- ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే అందజేత
- రేషన్ వద్దనుకున్న వారికి డీబీటీ పద్ధతిలో నగదు చెల్లింపు
- గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ముమ్మిడివరం నియోజకవర్గం, చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- ఉపాధి హామీ శ్రామికులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి


ముమ్మిడివరం మే 30 అక్షర టైమ్స్:-
అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పింఛన్లతో పేదల కళ్లలో ఆనందమనది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా 64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200 పింఛన్ని రూ.2 వేలు చేసింది మన ప్రభుత్వమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్మైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం. భర్త చనిపోతే భార్య కు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380 మందికి రూ. 4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అలాగే ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి రూ.111.41 కోట్లను విడుదల చేశాము. మనకంటే ధనిక రాష్ట్రాలున్నాయి. వారికి ఆదాయమూ ఎక్కువ వస్తోంది. కానీ వారికంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. మహారాష్ట్రకు దేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే ఎక్కువ ఆదాయం వస్తున్నప్పటికీ వారు పింఛను కింద ఇచ్చేది రూ. 1000 మాత్రమే. తెలంగాణలో రూ. 2,500 ఇస్తున్నారు. ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా ఉంటానని నేను చెప్పిన మాట నిలబెట్టుకున్నాను. ఏడాదిలో 100 రోజులు కష్టపడితే రూ. 30 వేలు వస్తాయి. నేను నెలకు రూ. 4 వేలు లెక్కన 12 నెలల్లో రూ. 48 వేలు ఇస్తున్నాను. వారికొచ్చే ఆదాయం కంటే నేనిచ్చే పింఛనే ఎక్కువ. దుకాణాల ద్వారా రేషన్ పంపిణీజూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నాము. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తాము. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు ఇస్తాము. గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారు. అండగా ఉండి ఆదుకుంటాంకోనసీమలో వరి ఎక్కువ పండటంతో ఇక్కడి ప్రజలు ఎక్కువగా రైస్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. డయాబెటీస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడు. అతనికి పింఛను మంజూరు చేస్తున్నాను. బీటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరపున రూ. లక్షా 50 వేలు , ఉద్యోగం ఇస్తాము. అలాగే బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన సాయి లక్ష్మీ చంద్రకు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో 5 లక్షలమంది వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు. దీనిపై మరింత శ్రద్ధ పెడతాము. నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులుఈ ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్స్యకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాము. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించాము. వేద విద్య అభ్యసించే నిరుద్యోగులకు యువగళం కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నాము. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తాం. వెనకబడిన వర్గాలకు ఆర్థిక చేయూతవెనకబడిన వర్గాల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం. మొన్నటి బడ్జెట్ లో బీసీలకు రూ.47,456 వేల కోట్లు వీరి అభివృద్ధికి కేటాయించాము. అధికారంలోకి రాగానే ధాన్యం రైతులకు రూ.1,670 కోట్లు విడుదల చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలు పెట్టి పోయారు. ఆ డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ కమిషన్ డబ్బులు తెచ్చాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్నాం. వాట్సాప్ సేవలకు శ్రీకారం చుట్టాం. నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు తెస్తున్నాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించాం. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ రూఫ్ టాప్ పథకం కింద 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నాం. అనుమతులు రాగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల సూర్యఘర్ యూనిట్లు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తాం. బీసీలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు సమకూరుస్తాం. కరెంటు ఉత్పత్తి చేసుకుని ఎలక్ట్రికల్ వాహనాలు కూడా ఉపయోగించుకోవచ్చు. మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలుమహిళల భద్రతకు శక్తి టీం లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరికింది. డగ్స్ అమ్మినా, తీసుకున్నా తాటతీస్తాను. ఈగల్ వ్యవస్థ తెచ్చి కట్టడి చేశాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదు. రాష్ట్రమంతటా రోడ్లపై గోతులు పెట్టి పోయారు. ఆ గోతులు పూడ్చేందుకు రూ.1,200 కోట్లు ఖర్చయింది. 20 వేల కిలోమీటర్ల రోడ్లు మరమ్మతులు చేశాం. గత ప్రభుత్వంలో చెత్త పైనా పన్ను వేశారుకానీ చెత్త మాత్రం తీయలేదు. మేం రాగానే చెత్త పన్ను రద్దు చేశాము. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ నాటికి తీసేస్తాం. ఆర్య వైశ్యుల ఇలవేల్పు కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమరావతిలో ఐదు ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతాం. టీచర్ల కు మేలు జరిగేందుకు 177 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ. 213 కోట్ల సరండర్ లీవ్ లకు డబ్బులు ఇచ్చాం. ఉద్యోగుల డబ్బులు, ప్రావిడెంట్ ఫండ్ లు గత పాలకులు వాడేసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక రూ.7,500 కోట్లు చెల్లించాం. అంగన్వాడీ , ఆశాలకు రూ. లక్షా5 0 వేల మేర లబ్ధి చేకూర్చేలా గ్యాట్యుటీ ఇచ్చాం. నవజాత శిశువులు కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీ కిట్లు తెస్తున్నాం. యువత కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటాను. ఏపీలో ఎలా పెట్టుబడులు పెట్టాలని ఢిల్లీలో పారిశ్రామికవేత్తలు అడిగారు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు...రండి అని చెప్పాను. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఒక్కరూ ఇద్దరికంటే తక్కువ కాకుండా పిల్లల్ని కనాలి.కోనసీమ ఒకప్పుడు అందాలసీమకోనసీమ ఒకప్పుడు అందాలసీమ. ఇక్కడ తలసరి ఆదాయం తగ్గింది. తలసరి ఆదాయం, అభివృద్ధిలో కోనసీమ కంటే అనంతపురం ముందుంది. ఆక్వా పెంపకం, కొబ్బరి తోటల సాగుతో కొంత వరకే ఆదాయం వస్తోంది. పాడి పరిశ్రమలు కూడా అభివృద్ధి కావాలి. కోకో వేస్తే అదనపు ఆదాయం వస్తుంది. 90 వేల ఎకరాల్లో కొబ్బరి సాగువుతోంది. వీటిలో కోకో లేదా పశుగ్రాసం వేస్తే ఆదాయం రెట్టింపవుతుంది. కోనసీమ జిల్లాలో పేదలకు రెండు గేదెలు అందిస్తే వారు ఆర్థికంగా ఎంతోకొంత సంపాదించుకుంటారు. వీరికి సాయంపై చర్యలు తీసుకుంటాము. ఈ జిల్లాకు నా మిత్రుడు బాలయోగి గుర్తొస్తాడు. అతడు మామూలు కుటుంబంలో పుట్టి లా చేశాడు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టీడీపీదే . టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ. 1996లో గోదావరి తుఫాను సమయంలో నేను రాజమండ్రికి సచివాలయాన్ని తీసుకొచ్చి 15 రోజులు ఇక్కడి నుంచే పనిచేశాను. తప్పు చేస్తే తాట తీస్తాలి ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రకారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు.

# పల్లకి సేవలో ఊరేగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి




ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను అర్చకులు సుదర్శన చార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని, స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తదుపరి వివిధ పూలమాలలతో, తులసి మాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమానికి దాదాపు 300 మంది భక్తాదులు పాల్గొన్నారు. తదుపరి సాయంత్రం శ్రీ భూ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణములో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శంకర సంజీవులు, మేటికల కుళ్లాయప్ప, దత్త శివ, రంగా శ్రీనివాసులు, రామాంజనేయులు, శాఖ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పు స్వామి శెట్టి ఆర్ కు పద్మభూషణ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసిన ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం



ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:-
తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో గల నల్లి సిల్క్ హౌస్ ప్రముఖ వ్యాపారి కుప్పు స్వామి శెట్టి యార్ ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజ రవి, కార్యదర్శి నీలూరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు హేమంత్ కుమార్, నవీన్ లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గిర్రాజు రవి మాట్లాడుతూ 85 సంవత్సరాల వయసు గల కుప్పు స్వామి శెట్టి యార్ తనదైన శైలిలో బట్టల వ్యాపారం చేసుకుంటూ మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. మంచి సౌమ్యుడు, ఓపిక గలవారు, అజాతశత్రువు గా ఉండే వీరికి కేంద్రం గుర్తించి పద్మభూషణ అవార్డు ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా చెన్నైలో నల్లి సిల్క్స్ ను 1928 నుండి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. తదుపరి వారికి సంఘం తరఫున హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ మొదటి వారంలో చెన్నైలో నిర్వహించబడే సన్మాన సభకు సంఘం తరఫున వెళుతున్నామని, అక్కడ కుప్పు స్వామి శెట్టి యార్ ను ధర్మవరం తరఫున ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు.

# వైయస్సార్సీపి పార్టీ అమడగూరు మండల వాలంటీర్ల మండలాధ్యక్షుడుగా సురేష్ ఎంపిక



అమడగూరు,మే31.అక్షర టైమ్స్:-
వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతానికై రాష్ట్ర కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేస్తున్న సందర్భంలో అమడగూరు మండల వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షునిగా పేట సురేష్ ను నియమించారు. ఈ సందర్భంగా సురేష్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మండల వాలంటీర్ల సమస్యకు నిత్యం శ్రమిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కావున నన్ను నమ్మి నాకు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి శ్రీ సత్యసాయి జిల్లా సాధకుడు, పుట్టపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి అమడగూరు మండల కన్వీనర్ తనకంటి జయప్ప కి, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి కి, జడ్పిటిసి కవితా శివశంకర్ రెడ్డి కి,సీనియర్ నాయకులు చీకరేవులపల్లి సర్పంచ్ సురేంద్ర రెడ్డి కి, నూతనంగా ఏర్పడినటువంటి వైఎస్ఆర్సిపి మండల కమిటీకి, అనుబంధ విభాగాల మండల అధ్యక్షులకు, మండల సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పేద ప్రజల కళ్లలో సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో సామాజిక భద్రత
- నిడదవోలు పట్టణంలోని 4,8 వార్డుల్లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ చేయడంపై లబ్ధిదారులు హర్షం
- జూన్ లో పాఠశాలలు తెరిచే నాటికి తల్లికి వందనం, ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేస్తామని వెల్లడి
- ప్రభుత్వ పనితీరు విషయంలో ప్రజల సంతృప్త స్థాయి పెరిగిందని స్పష్టం చేసిన మంత్రి కందుల దుర్గేష్





నిడదవోలు: అక్షర టైమ్స్:-
కూటమి ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో నిరుపేదలకు భరోసా అందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం నిడదవోలు పట్టణంలోని 4,8 వ వార్డుల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్త స్థాయిని అడిగి తెలుసుకున్నారు. సంతృప్త స్థాయి పెరగడానికి ఇచ్చిన హామీల అమలు చేయడమే కారణమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ చేపట్టామన్నారు. ప్రజల సామాజిక భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత అన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సకాలంలో అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.గత ప్రభుత్వం చాలీచాలని పెన్షన్లు అందిస్తే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అవ్వాతాతలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 అందిస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.2000 పెన్షన్ ను రూ.3000 చేయడానికి 5 ఏళ్ల సమయం తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ను రూ.4000కు పెంచి ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిందని అయినప్పటికీ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం ఉన్నా కూడా వాటిని లెక్కచేయకుండా పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేస్తున్నామన్నారు. నాడు కొందరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటింటికి పెన్షన్ అందివ్వరని దుష్ప్రచారం చేశారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ -6 హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు తెరిచే నాటికి తల్లికి వందనం, ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేస్తామన్నారు.

PRINTED,PUBLISHED AND 0WNED BY B.JAVEED BASHA printed at M/s Aliya Publcation, #7-235-A Maniyar Street, Near Main bazar, Tadipairi - 515411, Anantapuram District , Andhra pradesh Published at M/S Aliya Publications.# 7-235-A. Maniyar Sreet.Near Main bazar. Tadpatri - 515411. Anantapuram District. Andhra pradesh 515411
Editior B.JAVEED BASHA RNI.NO : APTEL/2022/90211 Cell: 8330922220 Email: akshratimes@gmal.com